ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 22-8-2025 సంపుటి : 1 సంచిక :70 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-

## కొనసాగుతున్న కేబినెట్ సమావేశం

- 20 అంశాలతో అజెండా
- కీలక నిర్ణయాలు తీసుకోనున్న మంత్రివర్గం

ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షనత ఇవాళ 11 గంటలకు కేబినెట్సమా వేశం ప్రారంభమైంది. దాదాపు 20 అంశాలను అజెండాగా చేర్చారు. వాటిపై చర్చించి మంత్రి వర్గం నిర్ణయం తీసుకోనుంది. గత సీఆర్డీయే సమావేశం ప్రతిపా నుంది. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యూటేషన్, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపే చాన్స్ ఉంది. మద్యం ప్రాథమిక ధరలు, విదేశీ మద్యం బ్రాండ్లకు టెండర్ కమిటీ సిఫార్సులపై చర్చిస్తు న్నారు. ఇంకా పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. కేబినెట్ భేటీకి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు, అధికారులు హాజరయ్యారు.






## ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్‌రెడ్డి నామినేషన్

### ప్రతిపాదిస్తూ సంతకం చేసిన సోనియాగాంధీ



ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్రెడ్డి ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ సోనియా గాంధీ సహా 20మంది ఎంపీలు సంతకాలు చేశారు. తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్రెడ్డి స్వస్థలం రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం. ఓయూ నుంచి లా పట్టా పొందిన ఆయన 2007 నుంచి 2011 వరకు నాలుగున్నరేళ్ల పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. అంతకుముందు 2005 నుంచి 2007వరకు గువహటి హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉద్యోగ విరమణ అనంతరం గోవా రాష్ట్రానికి తొలి లోకాయుక్త చైర్మన్గా ఉన్నారు. జగదీప్ ధన్ ఖడ్ రాజీనామాతో ఉప రాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైన సంగతి దీంతో ఇండియా కూటమి ఆయనకు ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా అవకాశం ఇచ్చింది.

## కెసిరెడ్డి ఆస్తులు జప్తు

### రూ.13 కోట్ల ఆస్తుల అటాచ్ కు ప్రభుత్వం అనుమతి

**కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్న సిట్**

**ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం**

ఏపీ సంచలనంగా మారిన మద్యం కేసులో ఇవాళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ1గా ఉన్న కెసిరెడ్డి రాజశేఖర్ఆస్తుల జప్తునకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఇవాళ అధికారిక ఉత్తర్వులు వెలువరించింది. దీంతో ఆస్తుల జప్తునకు ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు పిటిషన్ దాఖలు చేయ నున్నారు. మద్యం ద్వారా వచ్చిన అక్రమ ఆదాయంతో కెసిరెడ్డి ఆస్తులు కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం కెసిరెడ్డి విజయవాడ జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్లో ఉన్నారు. మద్యం తయారీ, డిస్టిలరీ కంపెనీలకు అనుమతులు, తద్వారా వచ్చే నెలవారీ మమూళ్లు అంతా కూడా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కనుసన్నల్లోనే జరిగినట్లు సీఐడీగుర్తించింది.

**స్పష్టమైన ఆధారాలు లభ్యం**

కెసిరెడ్డి ఈ ఆస్తులు అన్నీ మద్యంలో సంపాదించిన అక్రమ ఆదాయంతోనే కొనుగోలు చేసినట్లు సిట్కు స్పష్టమైన ఆధారాలు లభ్యమైనట్లు తెలిసింది. అక్రమంగా సంపాదించిన డబ్బును వైట్ మనీగా మార్చుకునేందుకు కెసిరెడ్డి వివిధ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టినట్లు నిర్ధారించింది. రాబంధువుల పేర్లతోనూ కెసిరెడ్డి ఆస్తులు కొన్నట్లు సిట్ గుర్తించింది. ఈ క్రమంలోనే ఈ కేసులో ఆయనకు ఎలాంటి మినహాయింపులు ఇవ్వబోమని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. చట్టప్ర కారం విచారణ కొనసాగుతుందని పేర్కొంది. తాజా పరిణామాలతో లిక్కర్ స్కాం కేసు మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. సీఐడీ దాఖలు చేసిన పిటిషన్పై కోర్టు తీర్పునకు అనుగుణంగా కెసిరెడ్డి కొనసాగే అవకాశం





## ఖద్దర్‌పై ఖాకీ గురి..?

### ఐయామ్ నెక్స్ట్ ఎంపీ లేదా ఎమ్మెల్యే!

**ఓ పోలీస్ బాస్ ఫ్యూచర్ ప్లాన్**

ఓ ఖాకీ బాస్ ఖద్దర్ (పొలిటీషియన్) పోస్టుపై గురివేసినట్టు తెలుస్తోంది. పోలీస్ సర్కిల్లో తాజా గా ఈ ఆసక్తికరమైన టాక్ వినిపిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ లోని ఓ పోలీస్ కమిషనరేట్ అసాం ఘిక కార్యకలాపాలకు పాల్పడే క్రిమినల్స్కు చేమ టలు పుట్టించే విభాగం పోలీస్ బాస్ భవిష్యత్తుపై పోలీసు వర్గాల్లో జోరుగా డిస్కషన్ నడుస్తుంది. ఈ పోలీస్ బాస్ నెక్స్ట్ ఐయామ్ ఎంపీ ఆర్ ఎమ్మెల్యే అంటూ చెప్పుకుంటున్నాడని తెలిసింది. తన పోలీస్ పోస్టు పదవి విరమణకు ఇంకా 5-6 సంవ త్సరాలు ఉన్నా వచ్చే ఎలక్షన్లో తాను ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమని తన సన్నిహిత వర్గాల్లో ప్రచారం

**డిపార్ట్‌మెంట్‌లో విస్తృత ప్రచారం**

చేసుకుంటున్నాడని పోలీస్ వర్గాలు అంటున్నాయి. నెక్స్ట్ పొలిటికల్ ఎంట్రీ కోసం ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నాడని సమాచారం. దీని కోసం తన తాజా పోలీస్ పోస్టు తో రాజకీయ పెద్దలను ప్రసనం చేసుకుంటున్నట్లు పోలీస్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇలా పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ పవర్ ఫుల్గా ఉండడంతో ప్రస్తుతం ఉన్న విభాగంలో పని చేస్తుండగా పదోన్నతి పొంది. తిరిగి అదే విభాగం బాస్ గా కొనసాగుతుండడం నిదర్శనమని పోలీస్ వర్గాలు అంటున్నాయి. ఈ విభాగంపై తరుచుగా ఉండే అవినీతి ఆరోపణలు కొంచెం పెరిగాయానే విమర్శలు ఉన్నాయి. రాజ్యా ధికార ఆశ ఉండొచ్చు

**పోలీస్ సర్కిల్‌లో జోరుగా చర్చ**



అది తప్పుకాదు.. కానీ, ప్రజా భద్రతకు ముప్పు తెచ్చే విధంగా, ప్రభుత్వ ప్రతిష్టకు తలవొంపులు తెచ్చేలా పోలీస్ సేవలను అందించడంలో నిర్లక్ష్యం చేయొద్దని పోలీస్ వర్గాలు అంటున్నాయి.

## విద్యకు వెన్నుదన్ను!

### సమగ్ర శిక్షకు కేంద్రం అదనపు కేటాయింపులు

**మంత్రి లోకేశ్ కృషితో రూ.432.19 కోట్లు మంజూరు**

**ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా వేగంగా అడుగులు**



విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో దేశంలోనే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్ది అందరూ మాట్లాడుకునేలా చేస్తామనే లోకేశ్ సంకల్పానికి కేంద్రం కూడా మద్దతుగా నిలుస్తోంది. ఆయన కృషితో సమగ్ర శిక్షకు గతంలో కంటే అదనంగా రూ.432.19 కోట్ల నిధులను కేంద్రం మంజూరు చేసింది. సెకండరీ, సీనియర్ సెకండరీ పాఠశాలల్లో విద్యార్థులను బలోపేతం చేయడానికి ఐసీటీ ల్యాబ్ లు, స్మార్ట్ తరగతులు, సైన్స్ ల్యాబ్స్ ఏర్పాటుకు కేంద్రం రూ.167.46 కోట్ల అదనపు నిధులను మంజూరు చేసింది. దీంతో పాటు డైట్ కళాశాలలను సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ గా మారడానికి గతంలో 50 శాతం నిధులే రాగా, ఈ ఏడాది 96 శాతం అంటే రూ. 43.23 కోట్ల నిధులు వచ్చాయి. దశల వారీగా ఇతర డైట్ కళాశాలలకు నిధులు మంజూరు చేయనుంది.

**వసతి గృహాలకు రూ.11 కోట్లు**

ధర్తి ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ . అభియాన్ పథకంలో భాగంగా రాష్ట్రంలో ఉన్న ఆదివాసీ విద్యార్థుల కోసం 4 వసతి గృహాలను నిర్మించేందుకు కేంద్రం రూ.11 కోట్లు మంజూరు చేసింది. ఈ పథకం గిరిజన తెగల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. 2024-25 నుంచి 2028-29 వరకు ఐదేళ్ల కాలానికిది ఈ పథకం అమలు చేయనున్నారు. ప్రధాన మంత్రి జనజాతీయ ఆదివాసీ నా మహా అభియాన్ పథకంలో భాగంగా రెండు దశల్లో మొత్తం 79 హాస్టళ్లు నిర్మించేందుకు కేంద్రం రూ.210.5 కోట్ల నిధులు మంజూరు చేసింది. గతేడాది 4 హాస్టళ్లు మాత్రమే మంజూరవగా.. ఈ ఏడాది అత్యధికంగా హాస్టళ్లు కేంద్రం ఆమోదం తెలిపింది.పీఎం శ్రీ కింద అదనంగా 80 పాఠశాలలు ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథక కింద రాష్ట్రంలో ఈ ఏడాదికి మొత్తం 80 పాఠశాలలను కేంద్రం ఎంపిక చేసింది. వీటికి నిధులు కేటాయించాల్సి ఉంది. రాష్ట్రంలో మొదటి దశలో 662 పీఎం శ్రీ పాఠశాలలు, రెండో దశలో 193 కలిపి మొత్తం 855 పాఠ శాలలను పీఎం శ్రీ కింద ఎంపిక చేశారు. మంత్రి నారా లోకేశ్ చొరవతో ఈ విద్యా సంవత్సరం అదనంగా మరో 80 పీఎంశ్రీ పాఠశాలలను రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసింది.

## కడప ఎస్పీని కలిసిన వివేకా కుమార్తె సునీత



కడప: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌ను కలిశారు. సునీత దంపతులు, సీబీఐ అధికారి రాంసింగ్‌పై పులివెందుల పోలీసులు పెట్టిన కేసును రెండు రోజుల క్రితం సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎస్పీ అశోక్‌కుమార్‌ను సునీత కలిశారు. వివేకా హత్య కేసు విషయంలో తాజా పరిణామాలపై ఎస్పీతో ఆమె చర్చించారు.

# సంపాదకీయం

## సర్ సమస్యకు తప్పుడు పరిష్కారం

ఓటర్ జాబితాలలోని సమస్యలకు ప్రత్యేక సమగ్ర సవరణే (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ %-ఎస్ఐఆర్) పరిష్కారమని భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ పునరుద్ఘాటించారు. ఇది పాత వాదనే. అయితే బెంగళూరులోని మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో మోసాలను రాహుల్‌గాంధీ బహిర్గతం చేసిన తరువాత ప్రత్యేక సమగ్ర సవరణే నిశ్చితమైన పరిష్కారమని సీఈసీ మరింతగా నొక్కి చెప్పారు. ప్రతిపక్ష నాయకుడు వలలో పడ్డాడని బీజేపీ సామాజిక మాధ్యమాల గణాలు భావించాయి. ఓటర్ జాబితాలలోని లొసుగుల గురించి ఆయనెలా ఫిర్యాదు చేస్తున్నారు? వాటన్నిటినీ ప్రక్షాళన చేసేందుకే చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణకు ప్రతిపక్షనేత ఎందుకు మద్దతునివ్వడం లేదు? ఇత్యాది ప్రశ్నలు గుప్పించాయి. సీఈసీ సైతం ఇదే ఆలోచనాసరళిని అనుసరించారు. మూడు రోజుల క్రితం విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడిన తీరు ఆ విషయాన్ని స్పష్టం చేసింది.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బహుశా, 'యస్ మినిస్టర్'ను చూసి ఉండకపోవచ్చు. ఆ సుప్రసిద్ధ రాజకీయ వ్యంగ్య ధారావాహిక ఆ అప్రమాణిక ఆలోచనా సరళిని 'రాజకీయవేత్త తర్క పద్ధతి' అని అభివర్ణించింది. అదిలా ఉంటుంది. 'మనం ఏదో ఒకటి చేయాలిబీ ఆ నిర్దిష్ట పని ఇదేబీ కనుక మనం దాన్ని చేయాలి'. ఒక మౌలిక ప్రశ్నను అడగకపోవడమే ఈ ఆలోచనా సరళిలోని తార్కిక దోషం: మనం చేయవలసిన ఆ 'ఏదో ఒకటి', మనం చేయవలసిన 'నిర్దిష్ట పని'గా మనకు సూచించినదేనా? రాహుల్‌గాంధీని అపహసిస్తున్నవారు సరిగ్గా అడగని ప్రశ్న ఇదే: మనం చేయవలసిన పని 'ప్రత్యేక సమగ్ర సవరణ' ఓటర్ జాబితాలలోని లొసుగులు, మోసాలు, తప్పులను తొలగించేందుకు చేపట్టవలసిన 'నిర్దిష్ట చర్యేనా?' సమాధానమేమిటి? ఇదీ అని భావిస్తే సరిపోదు. మన ఓటర్ జాబితాలలోని సమస్యలకు ప్రత్యేక సమగ్ర సవరణ తప్పనిసరి, తగిన ఫలితాలనిచ్చే సరైన పరిష్కారమనే నమ్మకం దురదృష్టవశాత్తు ఎవరికీ కలగడం లేదు. అయినా సీఈసీ వాదనను, దానిలో తర్క బద్ధత ఉందని భావించి, నిశితంగా పరీక్షిద్దాం.

మన ఓటర్ జాబితాలలో తీవ్ర లోపాలు ఉన్నాయని అంగీకరిస్తూ మన తార్కిక విమర్శను ప్రారంభిద్దాం. ఓటర్ జాబితాల 'సమగ్రత' విషయంలో భారత ఎన్నికల వ్యవస్థ ప్రశస్తంగా ఉందనడంలో సందేహం లేదు. అయితే ఆ జాబితాల 'కచ్చితత్వం' లేదా 'నిర్దుష్టత' ఉండవలసిన రీతిలో లేదనేది ఒక వాస్తవం. ఇదేమీ కొత్త సమస్యకాదు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల ఓటర్ జాబితాలలో కచ్చితత్వం ఉండవలసిన రీతిలో ఉండడం లేదు. ఆ జాబితాలలో మార్పులు, చేర్పుల విషయమై ఆరోపణలు పెద్దగా లేకపోవడం వల్ల వాటిలో కచ్చితత్వం తక్కువగా ఉందన్న వాస్తవం ప్రజల దృష్టికి రాలేదు. మహారాష్ట్ర, మహదేవపురలో ఓటర్ జాబితాలలోని మోసాలను బహిర్గతం చేసిన తరువాత ఆ తీవ్ర లోపం దేశవ్యాప్తంగా ప్రజల దృష్టికి వచ్చింది.

ఓటర్ జాబితాలలో లొసుగులు, లోపాలు తొలగించేందుకు ఎన్నికల సంఘం గత కొద్ది సంవత్సరాలుగా చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్న సీఈసీ వాదనను కూడా అంగీకరిద్దాం. యథాలాపంగాచేసే ఓటర్ జాబితాల సవరణ పరిష్కారం కాదు, కాబోదు. ఎందుకని? పౌరబాధ్యతల స్పృహ ఉన్నవారు తమ పేర్ల చేర్పుకు లేదా తీసివేతకు లేదా దిద్దుబాటుకు, నివాస ప్రదేశాల మార్పు గురించి తెలియజేయడానికి నివేదించిన అభ్యర్థనలకే ఈ సవరణ ప్రక్రియ పరిమితమవుతుంది. వార్షిక సంగ్రహ సవరణ మెరుగైనది. భారీ సంఖ్యలో చేర్పులు, తీసివేతలను సమగ్రంగా సమీక్షించేందుకు ఈ ప్రక్రియలో అవకాశమున్నది.. అయినా ఇది కూడా సంతృప్తికరమైన పరిష్కారం కాదు. ఎందుకని? ఈ సంగ్రహ సవరణ సమయంలో బీఎల్ఓ (పోలింగ్ బూత్ స్థాయి అధికారి) ప్రతి ఇంటికి వెళ్లి యథార్థాలు తెలుసుకోవలసిన అవసరముండదు. ఏమైనా ప్రస్తుత విధానంలో సంవత్సరాలుగా అనేక లొసుగులు లోపాలు కొనసాగుతున్నాయి.

ఈ వాస్తవాల దృష్ట్యా పరిస్థితులను చక్కదిద్దేందుకు ఒక నిర్దిష్ట చర్య చేపట్ట వలసిన అవసరమున్నది. ఆ నిర్దిష్ట చర్య మరింత సమగ్రంగా, క్రమబద్ధంగా ఉండాలి. అదే సమయంలో అది మరింత పారదర్శకంగా, న్యాయబద్ధంగా కూడా ఉండితీరాలి. సాధారణ సవరణలు, వార్షిక సంగ్రహ సవరణలతో పాటు ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టవలసిన అవసరమున్నది. ఈ ప్రత్యేక సమగ్ర సవరణలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించాలి. కొత్త ఓటర్లను నమోదు చేయాలి. మృతులు, ఇతర ప్రదేశాలకు వెళ్లిపోయిన వారి పేర్లను తొలగించాలి. ఇలా ఓటర్ జాబితాలను సవరించవలసి ఉన్నది. ఇదంతా ప్రామాణిక పద్ధతులలో జరగాలి. మరి బిహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఈ బాధ్యతలనే నిర్వర్తిస్తున్నది కదా అని ఆ ప్రక్రియను సమర్థిస్తున్నవారు తప్పక ప్రశ్నిస్తారు. నేను వారితో ఏకీభవించడం లేదు. వాస్తవమేమటంటే ఎన్నికల సంఘం బిహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణకు మనకు అవసరమైనదీ, మన ఎన్నికల చట్టాలను రూపొందించినవారు ఉద్దేశించిందీ కాదు. ఈ 'ప్రత్యేక' సమగ్ర సవరణ తప్పనిసరైనదీ కాదు, ఓటర్ జాబితాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సరిపోయేదీ కాదు. అనవసరంగా స్టెరాయిడ్లు, ప్రమాదకరమైన పదార్థాలు కలిసిన ఔషధమది. మనం ఎదుర్కొంటున్న సమస్యకు ఆ 'సర్' పరిష్కారం కాదు. అది సమస్యను మరింత తీవ్రం చేస్తుంది. ఇప్పటికే చేసింది కూడా. బిహార్ 'సర్' ఎన్నికల చట్టం ఉద్దేశ్యంతో గానీ, ప్రత్యేక సవరణ స్ఫూర్తితో గానీ ముడివడి ఉన్న ప్రక్రియ కాదు. ఈ విషయాలను మరింత వివరంగా పరిశీలిద్దాం.

బిహార్‌లో చేపట్టిన ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రకారం సంభావ్య ఓటర్లు అందరూ ఎన్యూమరేషన్ పత్రాలను పూర్తిచేసి ఇవ్వాలి. ఇవ్వనిపక్షంలో తమంతట తామే ఓటరుగా నమోదు అయ్యేందుకు అనర్హులవుతారు. భారతదేశ ఎన్నికల చరిత్రలో ఇంతకు ముందెన్నడూ లేని నిబంధన ఇది. దీనికి ఏ విధమైన చట్ట ప్రాతిపదిక లేదు. చాలా చిన్న విషయంగా కనిపిస్తున్నా వాస్తవానికి మన ఎన్నికల వ్యవస్థలో ఒక మౌలిక మార్పు అని చెప్పి తీరాలి. గతంలో ఓటర్ల నమోదుకు ప్రభుత్వమే చొరవ చూపేది. ఇప్పుడు ఓటరుగా నమోదు కాదలుచుకున్న వారే అందుకు సొంతంగా శ్రద్ధ చూపాలి. అంటే వయోజనులను ఓటరుగా నమోదు చేసే బాధ్యత ఎన్నికల అధికారులకు ఉండదు. ప్రత్యేక సమగ్ర సవరణ ఆ బాధ్యతను ఓటర్ల పైనే మోపింది. ఓటర్ల నమోదులో ఇటువంటి మార్పు పర్యవసానాలు ఎలా ఉంటాయి? పేద ప్రజలు, అవిద్యావంతులు, వలస జీవులు, మైనారిటీలు, మహిళలు ఓటర్లుగా నమోదు కావడం గణనీయంగా తగ్గిపోతుందనేది పలు దేశాల అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి.

ప్రతి ఒక్క సంభావ్య ఓటర్ కూడా ఓటరుగా నమోదయ్యేందుకు తన అర్హతను నిరూపించుకునేందుకై వివిధ ధ్రువీకరణ పత్రాలు సమర్పించి తీరాలి. ఓటర్‌గా నమోదయేందుకు పలు డాక్యుమెంట్లను విధిగా సమర్పించవలసిరావడమనేది ఇంతకు ముందెన్నడూ జరగలేదు. ఈ కొత్త నిబంధనకు చట్టబద్ధమైన ఆధారమేమీ లేదు. అంతేకాదు పౌరసత్వ భావనను వ్యతిరేకిస్తుంది. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రకారం ఓటరుగా నమోదుకాగోరువారు తమ తల్లిదండ్రుల పౌరసత్వాన్ని నిరూపించే పత్రాలు సమర్పించాలి. ఇది పౌరసత్వ భావనను తారు మారు చేస్తుంది. తన పౌరసత్వాన్ని రుజువు చేసుకునే బాధ్యతను ఓటర్‌పైనే మోపుతుంది. ఈ అసంబద్ధతల సంచిత ప్రభావం సామూహికంగా ఓటుహక్కు తొలగింపు అనడంలో సందేహం లేదు. ఎన్నికల సంఘం నిర్దేశించిన అసంబద్ధ నిబంధనల వల్ల చాలామంది తమ ఓటుహక్కును కోల్పోతారు. బిహార్‌లో 'సర్' సాధిస్తుంది ఇదే కాదూ? ప్రత్యేక సమగ్ర సవరణ విధిగా ఓటర్ జాబితాల కచ్చితత్వాన్ని మెరుగుపరిచి తీరాలి. కానీ అలా జరగడం లేదు. ఈ బాధ్యతపై అసలు శ్రద్ధ పెట్టడం లేదని కూడా చెప్పాలి. ప్రతి ఇంటికీ వెళ్లి నిర్వహించే ఎన్యూమరేషన్‌లో తొలగింపులకు ఇచ్చే ప్రాధాన్యాన్ని అదనపు చేర్పులకు కూడా ఇవ్వాలి. బిహార్‌లో ఇలా జరగలేదు. జూన్ 25- జూలై 25 మధ్య నిర్వహించిన ఎన్యూమరేషన్‌లో 65 లక్షల మందికి పైగా ఓటర్ల పేర్లను ఓటర్ జాబితాల నుంచి తొలగించారు. అయితే అదనంగా ఒక్క పేరును కూడా ఆ జాబితాలలో చేర్చలేదు. నిజంగా ఇది సమగ్ర సవరణ కానేకాదు. అది సమగ్ర తొలగింపు ప్రక్రియ. ఇదొక నిష్ఠుర సత్యం.ఓటర్ జాబితాల నుంచి నిర్దిష్ట ఓటర్ల పేర్లు తొలగించే ముందు వారు 'మృతులు', 'ఇతర ప్రదేశాలకు శాశ్వతంగా వెళ్లిపోయినవారు', 'జాడ తెలియడం లేదు' అని నమోదు చేసేముందు ఎన్నికల సంఘం నెలకొల్పిన సవివరమైన మార్గదర్శకాలను

# అధికారిక భాష కమిషన్ పేరు మార్పు.. 33 అంశాలకు ఏపీ కేబినెట్ ఆమోదం

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం లభించింది. 51వ సీఆర్‌డీఏ సమావేశం ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలిపింది.పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోద ముద్ర వేసింది. సీఆర్‌డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్



ఇచ్చింది. అధికారిక భాష కమిషన్ పేరును 'మండలి వెంకట కృష్ణారావు అధికారిక భాష కమిషన్'గా మార్పునకు ఆమోదం తెలిపింది.


### పలు అంశాలు..

తోట వెంకటాచలం (కాకినాడ) లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ అభివృద్ధి పనులకు ఆమోదం పంచాయతీరాజ్ చట్టంలోని పలు సెక్షన్ల చట్ట సవరణకు ఆమోదం కడప మైలవరంలో 250 మెగా వాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆమోదం ఆదానీ సోలార్ ఎనర్జీకి 200.05 ఎకరాలు కేటాయింపునకు ఆమోదం గుంటూరు తెదేపా కార్యాలయ భూమి లీజు కాలపరిమితి పెంపునకు ఆమోదం చిత్తూరు సీహెచ్‌సీని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి, 56 కొత్త పోస్టుల మంజూరు ప్రతిపాదనలకు ఆమోదం నాలా పన్ను 4 శాతంలో 70 శాతం స్థానిక సంస్థలకు, 30 శాతం అథారిటీలకు ఇవ్వాలని ఆదేశాలు ఏపీ యాచక నిరోధక చట్టసవరణ ముసాయిదా బిల్లుకు ఆమోదం మద్యం ప్రాథమిక ధరలు, విదేశీ మద్యం బ్రాండ్‌లకు టెండర్ కమిటీ సిఫార్సులకు ఆమోదం

# 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించనున్న ప్రధాని మోదీ

ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా - సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ ఏర్పడనుంది.భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు.అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా - సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది.

ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార?ండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు




జరుగుతుంది' అని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. రేపు (ఆగస్టు 22)వ తేదీన మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్బందర్ (ఎయిర్ పోర్టు)వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

# ఏపీ మద్యం కుంభకోణంలో కీలక పరిణామం..

**జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వ్యవహారంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. బెయిల్ కోసం వారు చేసుకుంటున్న పిటిషన్లను కోర్టు కొట్టేస్తోంది. అలాంటి వేళ.. ముఖ్య పరిణామం చోటు చేసుకుంది.**

అమరావతి, ఆగస్టు 21: ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కుంభకోణంలో కీలక నిందితుడు, ఏ1గా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆస్తులు జప్తునకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు హెూమ్ శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. రూ. 13 కోట్లతో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆస్తులు కొనుగోలు చేసినట్లు సెట్ అధికారులు గుర్తించారు. ఈ ఆస్తుల్లో కొన్ని ఆయన బంధువుల పేర్లపై కూడా ఉన్నట్లు వారు కొనుగోన్నారు. ఈ ఆస్తులను జప్తు చేసేందుకు కొత్త రూల్ మేరకు హెూమ్ శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు.

### నేటి వరకు ఆస్తుల జప్తు ఎంతంటే..?

ఈ మద్యం కుంభకోణంలో నేటి వరకు రూ. 120 కోట్లు మేర ఆస్తులు జప్తు చేసినట్లు అయింది. అందులో 90 శాతం నగదు.. ఈ కుంభకోణం కేసులో ఏ1గా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డివే కావడం గమనార్హం.




అయితే ఈ రోజు జారీ చేసిన జీవోతో కలుపుకుని కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి చెందిన ఆస్తులు ఎక్కువగా ఉన్నాయని సిట్ అధికారులు చెబుతున్నారు. ఇక మొదటి చార్జిషీట్‌లోనే రూ. 30 కోట్లు ఆస్తులను సిట్ సీజ్ చేసింది. ఆ తర్వాత రెండో చార్జిషీట్‌కు ముందు హైదరాబాద్ శంషాబాద్ సమీపంలోని ఒక ఫామ్ హౌస్‌లో రూ.11 కోట్లు నగదును సిట్ అధికారుల స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ కుంభకోణంలోని నిందితులకు చెందిన వివిధ అకౌంట్లలో సుమారు రూ. 15 కోట్లు స్వాధీన పరుచుకున్నారు. ఇక రాజ్ కసిరెడ్డికి చెందిన వివిధ కంపెనీలు, బినామీ కంపెనీలలో ఉన్న బినామి ఆస్తులను అత్యధికంగా స్వాధీనం చేసుకున్నట్టు సిట్ అధికారులు వెల్లడించారు. ఇప్పటికే సుమారు రూ. 90 కోట్లు ఆస్తుల జప్తునకు కోర్టు నుంచి సిట్ అనుమతి పొందిన సంగతి తెలిసిందే.

### ఇంతకీ ఏం జరిగిందంటే..

జగన్ ప్రభుత్వ హయాంలో జే బ్రాండ్ మద్యం వల్ల వేలాది మంది మరణించారు. అలాగే లక్షలాది మంది తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఈ మద్యం విక్రయ లావాదేవీలన్నీ డిజిటల్ రూపంలో కాకుండా నగదు రూపంలో దుకాణాల్లో వసూల్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో తాను అధికారంలోకి వస్తే.. దీనిపై దర్యాప్తు చేయిస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ హామీ ఇచ్చింది. ఇక 2024లో జరిగిన ఎన్నికల్లో కూటమిలోని పార్టీలో ఆంధ్రప్రదేశ్ ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది.

అనంతరం ఈ మద్యం వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. అదీకాక ఈ మద్యం కుంభకోణం వ్యవహారంలో కర్త, కర్మ, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అంటూ మాజీ ఎంపీ, వైసీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి మీడియా ఎదుట బాంబు పేల్చారు. అలాంటి వేళ.. ఈ మద్యం కుంభకోణంలో వరుసగా అరెస్టులు జరుగుతున్నాయి. అయితే గోవా నుంచి మారు పేరుతో హైదరాబాద్ వచ్చిన రాజ్ కసిరెడ్డిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేసి.. సిట్ పోలీసులకు అప్పగించారు. అప్పటికే ఈ కేసులో విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డితోపాటు బాలాజీ గోవిందప్పను సైతం సిట్ పోలీసులు అరెస్ట్ చేసి.. విచారించారు.ఈ విచారణలో దాదాపు రూ 3200 కోట్ల మద్యం కుంభకోణం జరిగినట్లు తేల్చారు. వీరి బెయిల్ కోసం పెట్టుకున్న పిటిషన్లను సైతం కోర్టు కొట్టివేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ మద్యం కుంభకోణం ద్వారా ఈ కేసులో కీలక నిందితుడు ఏ1 రాజ్ కసిరెడ్డి భారీగా నగదు కూడబెట్టినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఆ క్రమంలో రూ. 13 కోట్లతో తన పేరు, తన బంధువుల పేరుతో రాజ్ కసిరెడ్డి ఆస్తులు కొనుగోలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. దీంతో ఆతడి ఆస్తులను జప్తునకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# పార్టీ అభివృద్ధి కోసం కష్ట పడిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే గుమ్మనూర్ జయరాం పేర్కొన్నారు.

- కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు
- మార్కెట్ యార్డు చైర్మనగా ప్రమాణస్వీకారం చేస్తున్న సూర్య ప్రతాప్

పార్టీ అభివృద్ధి కోసం కష్ట పడిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే గుమ్మనూర్ జయరాం పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన పాలక వర్గ ప్రమాణస్వీకారాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక గాంధీ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా మార్కెట్ యార్డు వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సభలో మార్కెట్ యార్డు చైర్మనగా జక్కలచెరువుకు చెందిన గుర్రాల సూర్య ప్రతాఫ్ నాయుడు, వైస్ చైర్మనగా మాలిక్ బాషాతో మార్కెట్ యార్డు కార్యదర్శి బాలాజీ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. కమిటీ డైరెక్టర్లుగా బావిగడ్డ ఓబుళయ్య, భారతీ, సుబ్బలక్ష్మి, హరిక్రిష్ణ, నాగ వీరమ్మ, నాగేశ్వర్‌రావు, వెంకటేశ, క్రిష్ణాబాయి, లక్ష్మి, సరస్వతి, రంగారెడ్డి, మిద్దె ఓబుళేసు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని, అందులో భాగంగా మార్కెట్ యార్డు కమిటీలకు పూర్వవైభవం తెస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి, జన సేన నియోజకవర్గం కన్వీనర్ వాసుగిరి మణికంఠ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్, రాష్ట్ర



నాయకులు అంకాల రెడ్డి, పట్టణ మండల టీడీపీ అధ్యక్షుడు ఎంకే చౌదరి, భద్రి వలి, గుత్తి గుంతకల్లు సింగిల్ విండో అధ్యక్షులు శివశంకర్, మస్తానప్ప, పాటిల్ సురేష్, న్యాయవాది సోముశేఖర్, నాయకులు చికెన శ్రీనివాసులు, రమేష్, రాజా, ప్రసాద్, శ్రీదేవి, సునితా, సర్పంచలు భరతకుమార్, లింగమయ్య పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వినాయక చవితిని బహ్మాండంగా నిర్వహించుకుందాం.

- నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి.
- నిర్దేశించిన మార్గాల్లోనే విగ్రహాలను తీసుకెళ్లాలి.
- డి.జె.లు, సినిమా పాటలు, అశ్లీల నృత్యాల ప్రదర్శనలు బంద్.
- కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, ఆగష్టు 21, గాయత్రి వార్తలు:** వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో బ్రహ్మాండంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, వినాయక సాగర్ లో నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ అధికారులను ఆదేశించారు. నగరంలో వినాయక చవితి నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, వరసిద్ధి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులతో కమిషనర్ సమావేశమై సమీక్షించారు. వినాయక చవితి, నిమజ్జనంలో ఆయా విభాగాల అధికారులు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అందరూ భక్తి శ్రద్ధలతో వినాయక చవితి నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. నగరంలో విగ్రహాలు ఏర్పాటు చేసేవారికి అన్ని అనుమతులు పొందేందుకు సింగిల్ విండో సిస్టమ్ ఏర్పాటు చేశామని, తద్వారా త్వరగా అనుమతులు పొందవచ్చునని అన్నారు. ఇక విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల నుండి వినాయక సాగర్ కు వెళ్ళే మార్గాల రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆయా మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఇబ్బంది లేకుండా పాండ్ లో నీరు నింపాలని, ర్యాంప్ ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ అధికారులకు సూచించారు. అలాగే ప్రజలకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పరిసర ప్రాంతాలను ఏపటికప్పుడు శుభ్రం చేయించాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు లేకుండా ఎక్కువ వెలుగులు వచ్చేలా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఎస్పిడిసిఎల్ అధికారులకు సూచించారు. అరటి మాన్లు, మామిడి తోరణాలు, తదితర అలంకరణలు, డివైడర్లు ఏర్పాటు చేయాలని టిటిడి అధికారులకు సూచించారు. బోట్లు, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని ఫైర్, మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం రోజు మద్యం దుకాణాలు మూసి వేసేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. మండపాల వద్ద సినిమా పాటలు, అశ్లీల నృత్యాల ప్రదర్శనలు లేకుండా చూడాలని అన్నారు. ఊరేగింపులో డీజే సౌండ్లు లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. విగ్రహాలు తీసుకెళ్లే మార్గంలో చెట్లు, విద్యుత్ వైర్లు అడ్డం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. 108 వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు గతంలో జరిగిన నిమజ్జన ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకుని అందరూ కలసి కట్టుగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహ ఆచారి, అర్బన్ డెవలప్మెంట్ బోర్డు మెంబర్ విజయకుమార్, ఏఎస్పీ మనోహర ఆచారి, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఎస్పిడిసిఎల్ ఎస్.ఈ. సురేంద్ర నాయుడు, తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, ఈ.ఈ.రవీంద్ర, డి.సి.పి.ఖాన్, డిఎస్పీ లు భక్తవత్సలం, రామకృష్ణ ఆచారి, తహసీల్దార్ సురేష్ బాబు, ఫైర్, ఆర్టీసీ, మత్స్య శాఖ, టూరిజం శాఖ, వరసిద్ధి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు సామంచి శ్రీనివాస్, గుండాల గోపి, తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ రోడ్లను

## పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి ఆగస్టు 21, గాయత్రి వార్తలు:** నగరపాలక సంస్థ పరిధిలోని గోదా దేవి మార్గంలో భూమి కోల్పోయిన వారి స్థలాలను గురువారం సాయంత్రం కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారికి టిడిఆర్ బాండ్లు మంజూరుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం ఆన్లైన్ ద్వారా అధికారులు దరఖాస్తులను పరిశీలించారు. అందులో భాగంగా గురువారం సాయంత్రం కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలసి గోదా దేవి మార్గంలోని 10 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో స్థలాలను పరిశీలించారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ రాధా రెడ్డి, డీసీపీ ఖాన్, ఎసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, టిపీఎస్ వంశీ, తదితరులు ఉన్నారు.

# హత్య రాజకీయాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని అరెస్టు చేయాలి..



**గాయత్రి వార్తలు: కావలి**

కావలి ముసునూరులో ప్రతాప్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన టిడిపి నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు,
భారీగా పాల్గొన్న టిడిపి నాయకులు కార్యకర్తలు..

# ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రత్యేక బస్సులు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 21, గాయత్రి వార్తలు:** కరకంబాడిలోని ఇంజనీరింగ్ కళాశాలలకు శ్రీకాళహస్తి నుంచి నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇంజనీర్ విద్యార్థులు రేణిగుంటకు వెళ్లి ఆటోల సహాయంతో వారి కాలేజీలకు చేరుకునేవారు,విద్యార్థులు సమస్యను ఎపి ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిలింగ్ సభ్యులు యం .సుబ్బయ్య దృష్టికి తీసుకుని వెళ్లారు,సమస్యను విద్యార్థులతో కలిసి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు, వెంటనే స్పందించిన ఆయన ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లే విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ డిపో మేనేజర్ ను ఆదేశించారు,గురువారం నుంచి శ్రీకాళహస్తి నుంచి కరకంబాడి ఇంజనీరింగ్ కళాశాల వరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు,కళాశాలకు వెళ్లేందుకు బస్సులు ఏర్పాటు చేసిన స్థానిక ఎమ్మెల్యేకి విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ శ్రీకాళహస్తి నుంచి తిరుపతి కరకంబాడిలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన యాజమాన్యం బస్సు ఫీజు అధికంగా వసూలు చేస్తుండడంతో, బస్సు ఫీజు చెల్లించుకోలేని పేద విద్యార్థులు రేణిగుంట వరకు ఆర్టీసీ బస్సులులో వెళ్లి అక్కడ నుంచి ఆటోల గుండా వారి కళాశాలకు వెళ్లే వారని అన్నారు,అయితే ఈ సమస్య ఇంజనీర్ విద్యార్థులు ఆ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లి గతంలో ఇంజనీర్ విద్యార్థులకు ఓ ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశామని, విద్యార్థుల సంఖ్య అధికంగా కావడంతో ఆర్టీసీ మరో ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశారు, ఈ బస్సు శ్రీకాళహస్తి నుంచి తిరుపతి కరకంబాడిలో చదివే ఇంజనీర్ విద్యార్థులకు ఉదయం



ఏడు గంటల 30 నిమిషాలకు రెండు ప్రత్యేక బస్సులు ఉంటాయని,సాయంత్రం వారి కాలేజీల వద్ద ఐదు గంటలకు ఇవే బస్సులు శ్రీకాళహస్తికి చేరుస్తాయని అన్నారు,,ఇంజనీర్ విద్యార్థుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# హత్య రాజకీయాలు చేస్తున్న రామిరెడ్డిని అరెస్టు చేయాలి. టిడిపి నాయకులు

**గాయత్రి వార్తలు: కావలి**



కావలిలో హత్య రాజకీయాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని దగదర్తి మండలం టిడిపి ఇంచార్జ్ పమిడి రవికుమార్ చౌదరి అన్నారు. రెండు రోజుల క్రితం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అన్నవరం క్వారీలో మాజీ ఎమ్మెల్యే కొంతమందిని రౌడీలను తీసుకువచ్చి తన అనుచరుల తో డ్రోన్ కెమెరా ద్వారా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆచూకీ తెలుసుకొని హత్య చేయించాలనుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. దానికి నిరసనగా దగదర్తి కెనరా బ్యాంక్ దగ్గర నుంచి ఎల్లిపోడు రోడ్డు వరకు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి దిష్టిబొమ్మతో భారీ శవయాత్ర చేసి దహనం చేశారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ హత్య ప్రయత్నం చేసిన ప్రధాన సూత్రధారైన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న టిడిపి నాయకులు,కార్యకర్తలు..

# కుల వృత్తులకు ఉచిత విద్యుత్ వెలుగులు

-డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి,ఆగస్టు 21, గాయత్రి వార్తలు:** కుల వృత్తులను ప్రోత్సహించడంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని, కుల వృత్తులను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో సంప్రదాయ కుల వృత్తులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ వెలుగులు నింపుతోందని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు.గత ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన విధంగానే నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులు నిర్వహించుకునే సెలూన్లకు 200 యూనిట్ల విద్యుత్‌ను, అలాగే నేతన్నలకు చెందిన చేతి మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించే విధంగా ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ రాయితీ సౌకర్యాలను అర్హులైన వారందరూ పొందేలా చూడమని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచించిన మేరకు గురువారం తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు శ్రీకాళహస్తి పట్టణంలోని విద్యుత్ శాఖ అధికారులను కలిసి ఉచిత విద్యుత్ పథకం యొక్క వివరాలు తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఏఏఒ నాగేశ్వరరావు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు నిర్వహించుకునే సెలూన్లకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా వాడుకోవచ్చు అని, అందుకు గాను సదరు సెలూన్ నిర్వాహకుడు సమర్పించవలసిన పత్రాల వివరాలను తెలియజేశారు,నేత కార్మికులు నిర్వహించే చేతి మగ్గాలకు మరియు మర మగ్గాలకు అందించే ఉచిత విద్యుత్ పథకం వర్తింపజేయడానికి ఏయే పత్రాలు అవసరమౌతాయి అనే విషయాన్ని నాగేశ్వరరావు సవివరంగా తెలియజేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని నాయీ బ్రాహ్మణలు నిర్వహించుకునే అన్ని సెలూన్లకు,నేత కార్మికులకు చెందిన మగ్గాలకు ఉచిత విద్యుత్ పథకం వంద శాతం అమలయ్యేలా చూడాలన్న సుధీర్ రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం సింగిల్ విండో ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిజెపి ఓబీసీ మోర్చా నాయకుడు నాగశేషు, బిసి విభాగం నాయకులు రమేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మన వెంకటగిరి-మన MLA కురుగొండ్ల

## ఘనంగా జరిగిన కలువాయి మండల అధ్యక్షులు, సభ్యుల ప్రమాణ స్వీకారములో కురుగొండ్ల



తే.21/08/2025 దిన కలువాయి మండల కేంద్రం లోని ఉమామహేశ్వరీ కళ్యాణమండపం నందు కలువాయి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము అధ్యక్షులు గాడిపర్తి జగదల్ నాయుడు, సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చైర్మన్ మెట్టుకూరు ధనంజయ రెడ్డిగారు, చైర్మన్ గంగోడు నాగేశ్వరరావు గారు, నియోజకవర్గ పరిశీలకులు జెన్నీరమణయ్య గారు, నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ నాయుడు గార్లతో కలిసి పాల్గొన్న వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గారు ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు చైర్మన్, నెల్లూరు నగర ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, సీనియర్ నాయకులు, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, జనసేన %రాజా% కమిటీ సభ్యులు, తెలుగుదేశం జనసేన బీజేపీ కార్యకర్తలు నాయకులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# బాల్యవివాహాలను అరికట్టాలి: కావలి ఆర్డీవో

**గాయత్రి వార్తలు: కావలి**

కావలి డివిజన్ పరిధిలో బాల్య వివాహాలను బాధ్యతగా అరికట్టాలని ఆర్డీవో వంశీకృష్ణ సూచించారు. తన కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారి సురేశ్, డీఎస్పీ శ్రీధర్, కమిషనర్ శ్రావణ్ కుమార్ తో కలిసి సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాలు ఎలా అరికట్టాలో వివరించారు. బాల్య వివాహాలతో చిన్నారుల జీవితం ఆరోగ్య పరంగా దెబ్బతింటుందన్నారు.




# అది సవాలే కానీ..

## కోలీవుడ్‌లో ఎంట్రీపై నోరా ఫతేహి



నోరా ఫతేహి కోలీవుడ్ ఎంట్రీపై కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. 'కాంచన 4' లో ఆమె నటించే అవకాశాలున్నాయంటూ రూమర్స్ వచ్చాయి. నోరా వాటికి తాజాగా చెక్ పెట్టింది. ఆ సినిమాలో తాను నటిస్తున్నట్టు ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. బాలీవుడ్, కోలీవుడ్‌లపై తన అభిప్రాయం వ్యక్తం చేసింది. 'కాంచన 4' గురించి మాట్లాడుతూ.. "ఈ సినిమా ఆఫర్ వచ్చిన సమయంలో.. కోలీవుడ్‌కు పరిచయం కావడానికి ఇదే సరైన ప్రాజెక్టు అని అనుకున్నా. స్క్రిప్టు బాగా నచ్చింది. పైగా 'కాంచన' ఫ్రాంచైజీకి ప్రేక్షకుల్లో గొప్ప ఆదరణ ఉంది. 'మడ్‌గావ్ ఎక్స్‌ప్రెస్' తర్వాత అలాంటి జానర్ మూవీ చేయాలనుకున్నప్పుడు 'కాంచన 4' అవకాశం దక్కింది. కొత్త భాషలో నటించడం సవాలే. కానీ, నేను సవాళ్లను ఇష్టపడతా. హిందీ, తెలుగు, మలయాళంలాగే తమిళం నేర్చుకునే ప్రయత్నం చేస్తున్నా. దాని కోసం కొన్ని గంటలు అధికంగా కష్టపడుతున్నా. భాష నేర్పించడంలో చిత్ర బృందం సాయం చేస్తోంది" అని నోరా తెలిపింది."ఒక్కో చిత్ర పరిశ్రమది ఒక్కో స్టైల్. తమవైన కథలను చెప్పేందుకు కోలీవుడ్ ఆసక్తి చూపిస్తుంటుంది. భారీ తరహా కథలను తెరకెక్కించేందుకు బాలీవుడ్ మొగ్గు చూపుతుంటుంది. ఈ రెండు ఇండస్ట్రీల నుంచి నేను కొత్త విషయాలు నేర్చుకున్నా" అని పేర్కొంది. రాఘవ లారెన్స్ స్వీయ దర్శకత్వంలో హీరోగా నటిస్తున్న చిత్రమే 'కాంచన 4'. ఈ సినిమాలో మరో హీరోయిన్ పూజా హెగ్డే బధిర యువతిగా నటిస్తున్నట్టు సమాచారం. 'టెంపర్', 'బాహుబలి', 'లోఫర్' తదిర చిత్రాల్లోని ప్రత్యేక గీతాలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న నోరా.. 'మట్కా'లో కీలక పాత్ర పోషించింది.

## అవార్డు అందుకోవడానికి ఒక చెయ్యి చాలు



షారుక్‌ఖాన్ ఇటీవల తాను హీరోగా నటిస్తోన్న 'కింగ్' చిత్రీకరణలో గాయపడ్డారు. తన చేతి గాయం, జాతీయ అవార్డుపై ముంబయిలో జరిగిన 'ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' ట్రైలర్ విడుదల వేడుకలో ఆయన స్పందించారు. "కింగ్' షూటింగ్‌లో గాయపడటంతో భుజానికి గాయమై సర్జరీ జరిగింది. ఒకటీ రెండు నెలల్లో కోలుకుంటాను. జాతీయ అవార్డు అందుకొనేందుకు ఒక చెయ్యి సరిపోతుంది. కానీ మీ ప్రేమను మూటగట్టుకోవడానికి మాత్రం ఒక చెయ్యి సరిపోదు"అని చెప్పారు. ఇటీవల ప్రకటించిన 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో షారుక్ ఉత్తమ నటుడిగా ఎంపికైన సంగతి తెలిసిందే. విక్రాంత్ మాస్సేతో కలిసి ఈ అవార్డును అందుకోనున్నారు షారుక్.

# అందుకే సినిమాలు తగ్గించాను: సమంత



నటిగానే కాకుండా నిర్మాతగానూ సరికొత్త కథలను ప్రేక్షకులకు అందిస్తూ అగ్ర కథానాయిక సమంత ప్రశంసలు అందుకుంటున్నారు. తాజాగా ఈ బ్యూటీ ప్రముఖ మ్యాగజైన్ 'గ్రాజియా ఇండియా' లేటెస్ట్ ఎడిషన్ కవర్ పేజీపై మెరిసిన విషయం తెలిసిందే. ఆ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.ఎన్ని సినిమాలు చేశామనేది కాదని.. ఎంత మంచి చిత్రాలు తీశామనేది ముఖ్యమని సమంత చెప్పారు. 15 సంవత్సరాలుగా ఇండస్ట్రీలో తన ప్రత్యేకతను చాటుకుంటోన్న ఆమె ప్రస్తుతం సినిమాలతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. "గతంతో పోలిస్తే ఇప్పుడు నాలో ఎంతో మార్పు వచ్చింది. గొప్ప పనులు చేసే స్థాయికి చేరుకున్నాను. ఫిట్‌నెస్, సినిమాలు రెండిటిపైనా దృష్టిపెట్టాను. మంచి సినిమాలు, సిరీస్‌లలో భాగమయ్యాను. అవన్నీ కేవలం ప్యాషన్ కోసమో, గుర్తింపు కోసమో చేసేవి కావు. అన్నీ నా మనసుకు దగ్గరగా ఉన్న కథలే""తక్కువ ప్రాజెక్ట్‌లు చేయాలని నిర్ణయించుకున్నా. శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నా. ఇకపై ఒకేసారి ఐదు సినిమాలు చేయను. నా శరీరం చెప్పేది వినాలని తెలుసుకున్నా. అందుకే పనిని తగ్గించుకున్నా. కానీ, తక్కువ చేసినప్పటికీ ప్రేక్షకుల మనసుకు నచ్చే వాటితోనే పలకరిస్తాను. ప్రాజెక్ట్‌ల సంఖ్య తగ్గింది.. కానీ, వాటి నాణ్యత కచ్చితంగా పెరుగుతుంది" అని చెప్పారు.ఇక సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సమంత అందులో వచ్చే ప్రశంసలతో పాటు విమర్శలను కూడా స్వీకరించగలగాలని తెలిపారు. "నేను సామాజిక మాధ్యమాల్లో సాధ్యమైనంత వరకు వాస్తవంగా ఉండడానికి ప్రయత్నిస్తాను. కామెంట్స్‌లో వచ్చే ప్రశంసలకు ఎలా ఆనందిస్తామో.. ట్రోలింగ్, నెగెటివ్ కామెంట్స్‌ను కూడా అంతే హుందాగా స్వీకరించగలగాలి. మీరు దాన్ని కంట్రోల్ చేయగలగాలి కానీ, అది మీ జీవితాన్ని పూర్తిగా నియంత్రించకూడదు" అని తెలిపారు.ప్రస్తుతం సమంత 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' లో నటిస్తున్నారు. దర్శకద్వయం రాజ్, డీకే దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్, సమంతతో పాటు అలీ ఫజల్ కీలకపాత్రలో నటిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా ఇది రూపొందుతోంది.

# ఎందరో నటులది అదే పరిస్థితి



చిత్రసీమలో కష్టపడి పనిచేస్తేనే అవకాశాలు లభిస్తాయని అంటోంది బాలీవుడ్ కథానాయిక వామికా గబ్బి. వైవిధ్యమైన కథలతో ప్రయాణం చేస్తున్న ఈమె.. ఇటీవలే 'భూల్ చుక్ మాఫ్' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది. ప్రస్తుతం అడివి శేష్ సరసన 'జీ 2'తో బిజీగా గడుపుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వామిక తను ఎంచుకొనే పాత్రలు, సవాళ్ల గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది."చిత్రసీమలో ఎంత కష్టపడి పనిచేసినా.. పరిస్థితులు అన్యాయంగా మనకు అనుకూలంగా ఉండవని కొన్నేళ్ల తర్వాత తెలుసుకున్నా. ఇక్కడ ఇలాగే ఉంటుందని అర్థం చేసుకున్నా. ఎందుకంటే కొంతమందికి కష్టపడకుండానే అవకాశాలు వరుస కడుతుంటాయి. మరికొందరికి ఆ అవకాశాలు లభించాలంటే చాలా సవాళ్లు ఎదుర్కొవాల్సి ఉంటుంది. నేను కూడా కష్టపడి పనిచేయాలని.. అప్పుడే అవకాశాల్ని పొందగలనని అర్థమైంది. ప్రస్తుతం ఈ దిశగానే అడుగులు వేస్తూ దాని కోసం కృషి చేయడం ప్రారంభించాను".

### అత్యంత సవాలుతో కూడిన పాత్రిది

"ఇన్నేళ్ల నా సినీ ప్రయాణంలో నేనెప్పుడూ పూర్తి స్థాయి కామెడీ చిత్రాల్లో నటించలేదు. అందుకే ఇటీవలే విడుదలై 'భూల్ చుక్ మాఫ్'లో చాలా సవాళ్లు ఎదుర్కొన్నా. నేను నటించిన 'ఖుఫియా' కూడా సవాలుతో కూడుకున్న చిత్రమే. ఇందులో నేను తల్లిగా నటించాను. చిన్నప్పుడు ఒక తల్లి తన బిడ్డ పట్ల ఎలా ప్రవర్తిస్తుందో ఎంత ప్రేమగా ఉంటుందో నాకు తెలియదు. అందుకే ఆ పాత్రలో ఎలా నటించాలో అర్థమయ్యేది కాదు. అప్పుడు మా అమ్మ, అమ్మమ్మ, అత్తతో మాట్లాడి వారి అనుభవాల్ని తెలుసుకున్నా. నా కెరీర్‌లో అత్యంత సవాలుతో కూడిన పాత్ర ఇదే".



### కుటుంబమే ముఖ్యమని అర్థం చేసుకున్నా

"కొన్ని సమయాల్లో నటనను మానేయాలనుకున్నా. చిత్రసీమకు సంబంధించిన అన్ని విషయాల్ని సులభంగా తెలుసుకోవడానికి నేను సినిమా కుటుంబంలో పుడితే బాగుండు అని ఒకప్పుడు కోరుకున్నా. మంచిగా డబ్బు సంపాదించి ధనవంతురాల్ని కావాలనుకున్నా. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే.. నా ప్రయాణం, నేను జన్మించిన కుటుంబం, ఎదుర్కొన్న కష్టాలు.. వీటన్నింటికీ దేవుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నా. నేను కోరుకున్నవన్నీ తాత్కాలికమైనవే అని తెలుసుకున్నా. ప్రస్తుతం నా జీవితంలో దేన్నీ మార్చాలనుకోవట్లేదు. చాలా ప్రశాంతంగా ఉంటున్నా. బంధాలు, స్నేహాలు, కుటుంబమే ముఖ్యమైనదని అర్థం చేసుకున్నా".

### ఇది చిత్రపరిశ్రమలో కొత్తేమీ కాదు

"చాలా సార్లు నేను ఆడిషన్‌కి వెళ్లిన పాత్ర వేరే వాళ్లకు దక్కేది. ఇది చిత్రపరిశ్రమలో కొత్తేమీ కాదు. చాలా కాలంగా జరుగుతూనే ఉంది. నాలాగే ఎంతో మంది నటీనటులు కూడా ఈ పరిస్థితిని ఎదుర్కొనే ఉంటారని అనుకుంటున్నా. ముఖ్యంగా యువనటులు, కొత్త ప్రతిభపై పెట్టుబడి పెట్టడానికి దర్శకనిర్మాతలు వెనుకాడతారు. వారు ఎక్కువ ప్రజాదరణ పొందిన నటులతో చిత్రాల్ని రూపొందించడానికే ఆసక్తి చూపిస్తుంటారు. కానీ కొత్తవారిపై నమ్మకం ఉంచి సినిమాలు తీసేవారు కొందరు ఉన్నారు. కరణ్ జోహార్, ఆదిత్య చోప్రా లాంటి వారు కొత్త నటులను, ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడంలో ముందుంటారు".

# చాయ్‌వాలా వినోదం



'నా చాయ్ విలువ 15 రూపాయలు. అంతకన్నా ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా... నా విలువ పడిపోతుంది' అంటాడు చాయ్‌వాలా. టీ కొట్టుతోనే జీవితాన్ని నెట్టుకొస్తున్న అతను, అతని కొడుకు కథేమిటో తెలియాలంటే 'చాయ్‌వాలా' చూడాల్సిందే. శివ కందుకూరి కథానాయకుడిగా నటించిన చిత్రమిది. తేజు అశ్విని కథానాయిక. రాజీవ్ కనకాల ముఖ్యభూమిక పోషించారు. ప్రమోద్ హర్ష దర్శకుడు. విజయలక్ష్మి, వెంకట్.ఆర్.పాపుడిప్పు నిర్మాతలు. బుధవారం హైదరాబాద్‌లో టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. చిత్రబృందంతోపాటు నిర్మాత రాజ్ కందుకూరి పాల్గొన్నారు. కథానాయకుడు శివ కందుకూరి మాట్లాడుతూ "తండ్రీ కొడుకుల అనుబంధానికి అద్దం పట్టే కథ ఇది. ఈ సినిమా చూసి బయటికొచ్చాక ప్రతి ఒక్కరూ వాళ్ల తండ్రితో కాసేపు మాట్లాడతారు. థియేటర్ నుంచే ఓ మంచి భావోద్వేగంతో బయటికొస్తార"న్నారు. దర్శకుడు మాట్లాడుతూ "ప్రతి మనిషి జీవితంలో జరిగే సంఘటనలే మా చిత్రంలో ప్రతిబింబిస్తాయి. ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యేలా పాత్రలు ఉంటాయి. కథ నుంచే 'చాయ్‌వాలా' పేరుని తీసుకున్నాం" అన్నారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ "ప్రమోద్ చెప్పిన ఈ కథ విని ఆశ్చర్యపోయా. తను హాస్యాన్ని, భావోద్వేగాల్ని మేళవించిన తీరు చాలా బాగుంది. కథానాయకుడు శివ కందుకూరి నటుడిగా ఎంతో ఎత్తుకు ఎదుగుతారు. 'చాయ్‌వాలా' పంచే వినోదం అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా" అన్నారు. థియేటర్లోనే వదిలేయకుండా, ఇంటికి కూడా తీసుకెళ్లేలా ఉండే చిత్రాలే హిట్ అవుతాయని... అలాంటి చిత్రమే ఇదని నిర్మాత రాజ్ కందుకూరి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్ కసిరెడ్డితో, తేజు అశ్వినితోపాటు ఇతర చిత్రబృందం పాల్గొంది.

## నాగచైతన్య - కొరటాల శివ.. ఆ రూమర్స్‌లో నిజం లేదు



నాగచైతన్యతో కలిసి కొరటాల శివ ఓ ప్రాజెక్ట్ కోసం వర్క్ చేయనున్నట్లు కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. 'దేవర' సినిమాతో ఆకట్టుకున్న కొరటాల శివ ఇటీవల నాగ చైతన్యను కలిశారని.. వీరిద్దరి కాంబినేషన్‌లో ఓ సినిమా రానున్నట్లు టాక్ వినిపించింది. తాజాగా వీటిపై హీరో టీమ్ వాటిని ఖండించింది. అలాంటి ప్రాజెక్ట్ ఏదీ తెరకెక్కడం లేదని స్పష్టం చేసింది. భవిష్యత్తులో వీరిద్దరి కాంబినేషన్‌లో ఇలాంటి డీల్స్ ఏవైనా జరిగితే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపింది. దీంతో ఈ రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పడింది.'దేవర' తర్వాత కొరటాల శివ దీని సీక్వెల్ పనుల్లో ఉన్నారని వార్తలు వచ్చాయి. అయితే 'దేవర 2' వాయిదా పడిందని ఈలోపు నాగచైతన్యతో సినిమా తీయనున్నట్లు నెట్టింట కొన్ని పోస్ట్‌లు షేర్ అయ్యాయి. కథ కూడా వినిపించారని దీనికి ఈ హీరో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని కొన్ని మీడియా సంస్థలు పేర్కొన్నాయి. తాజాగా టీమ్ ఖండించడంతో వీటికి ఫుల్‌స్టాప్ పడింది. 'తండేల్'తో విజయాన్ని అందుకున్న నాగ చైతన్య ప్రస్తుతం కార్తిక్ దండు దర్శకత్వంలో #NC24'లో నటిస్తున్నారు. పౌరాణిక కథ నేపథ్యంలో ఇది తెరకెక్కనుంది. విరూపాక్ష, కాంతార సినిమాలకు సంగీతం అందించిన అజనీశ్ లోక్‌నాథ్ #NC24'కు స్వరాలు అందిస్తున్నారు.